ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

★★★ Telephone 4343

రు. 10000 గెలుచుకోండి
శ్రీ వెంకటరమణా అండ్ కో., (రిజిస్టర్డ్)
సాహిత్య పోటీ నెం. 1
శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా (ఆం. ప్ర.)
ఎంట్రీలు స్వీకరించుటకు చివరి తేదీ : 17-11-70
అందరికీ అందుబాటులోనున్న సాహిత్యపు పోటీ
వివరములకు, ఆధారములకు 30 పైసల పోస్టల్ స్టాంపులు పంపండి

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121528

23, 24, 25 తేదీలలో మాత్రమే ఉదయం ఆట కలదు
నేడే చూడండి! రేపే విడుదల!
విజయవాడ-లక్ష్మీమహల్
గుంటూరు-విజయమహల్
అశోక్ కుమార్-సుజీత్ దత్ నూతన్-పద్మిని... హాస్యనటి పద్మనాభం నటించిన
భాయి బిరాదర్
దర్శకత్వం: A. భీమసింగ్
నిర్మాత: రామానంద్ సాగర్

సంపుటి 11 :: సంచిక 111 | విజయవాడ, అక్టోబరు 22, 1970 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

అనుచిత పద్ధతులలో అధికార పక్షంచే పార్టీ నిధి సేకరణ

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంపై శ్రీ సంజీవరెడ్డి తీవ్రారోపణ

రాష్ట్ర ప్రభుత్వ పతనమే తన లక్ష్యమని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 21—

వచ్చే సాధారణ ఎన్నికల దృష్ట్యా పార్టీ నిధి సేకరణకు బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గం అసమంజసమైన పద్ధతులను అనుసరిస్తున్నట్టు ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు ఆరోపించారు.

శ్రీ సంజీవరెడ్డి నేటి ఉదయం ఇక్కడి పత్రికల వారితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే ప్రతి క్వింటాలు బస్తాకు పది రూపాయల చొప్పున మంత్రులు వసూలు చేస్తున్నట్టు తాను ఉదహరించగల వారినుంచి విన్నానని అన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ సంస్థను బలపరచడానికి అయన ఎస్తున్నం ఆంధ్ర ప్రాంతంలో తిరుగు సర్యటనలు జరుపుతున్నారు.

"ఇంతకంటే ఘోరమైన కథలు నాకు చెప్పారు అయితే వాటిని గురించి మాట్లాడే ముందు వాటి వివరాలేమి తెలుసుకో కోరుతున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై ఎంత మంది తమ అభ్యంతరాలు, అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారని, అయితే బాహాటంగా చెప్పడానికి సాహసించడం లేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

"నా వ్యక్తిగత లక్ష్యం అధికారాలకు తగిన వైకల్యం తెస్తుంది" అని అయనన్నారు.

తన వివరణ "ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే" అని అన్నారు.

వచ్చే అరు నెలలలో శ్రీ బ్రహ్మానంద రెడ్డి రాజీనామా చేసి ఎదుర్కొనవలసిన ఎన్నికలు ఏవి అన్నదానికి ప్రతిపక్ష శక్తులు బలాన్ని కూడగట్టుకోవలసి అన్నారు.

ప్రధాని విధానాలపై విమర్శ

కేరళలో మున్సిపాలిటీ మతసంస్థ కాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పేర్కొనడంద్వారా విద్యావంతులైన హిందూయువకులను జనసంఘంవైపు మళ్ళిస్తున్నారని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

యు. ఎ. లో మున్సిపాలిటీ మత సంస్థగాను, కేరళలో మున్సిపాలిటీ సెక్యులరీ అనే ప్రధాని సిద్ధాంతంతో ఎకీభవించ జాలమని అన్నారు.

పరేల్ వియోగక వర్గం నుంచి మహారాష్ట్రా అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నికలో శివసేన విజయానికి ప్రధాని పదవాలే కారణమని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

"శివసేన విజయానికి నేను సంతోషించలేదు. అయితే ఇందుకు కారణం ప్రధాని అనుసరిస్తున్న పథకాలు, కార్యక్రమాలు" అని అన్నారు.

యు. పి. సంఘటనలు

యు. పి. పరిణామాలను గురించి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించి, చేసిన పొరపాటునుపరిదిద్దుకున్నందుకు తనకు సంతోషంగా వుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తాను శ్రీగోపాలరెడ్డి కలిసిన 45 సంవత్సరాలుగా ఎరుగుదునని వర్తమాన లేఖలో అయన అభినందన చేయజాలరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

యు. పి. లో చేయవలసిందల్లా నెలకొల్పారని, రావు పి గవర్నరు అయినా ఎమ్మెల్యేలు, అయన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయవచ్చునని అన్నారు.

వచ్చే అరు నెలలలో అభివృద్ధి ప్రధాన్యాన్ని బర్తరఫ్ చేసినప్పుడు తాను తీసుకున్న నిర్ణయానికి ఎదుర్కొనవలసిన పరిణామాలు అనుభవించడానికి సిద్ధపడి వున్నారని అయన అన్నారు.

మిశ్రమ ప్రభుత్వాలు

వచ్చే సాధారణ ఎన్నికల తరువాత రాష్ట్రాలలోను కేంద్ర లోను మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడగలవని "వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి ప్రజాస్వామ్య ఐక్య సంఘటన, ప్రజాస్వామ్య విముక్తి ఐక్య సంఘటన, లేదా మరొక పేరుతో పిలవండి, ఏదైనా ఒక పార్టీ ప్రభుత్వాలు అంటూ వుండవు" అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ నుంచి ఇక్కడకు రైలులో వచ్చారు. అయిన నేటి రాత్రికి అనంతపురం వెడుతున్నారు. వచ్చే సాధారణ ఎన్నికల వరకు అయిన అక్కడే వుంటారు. అప్పుడు లోకసభ ఎన్నికలకు పోటీ చేయకపోవడం మినహా మిగిలిన కార్యాన్ని పార్టీ ఎటువంటి చేయడానికి వినియోగిస్తారు.

ఆంధ్ర ప్రాంతంలో పర్యటన అయినాక తెలంగాణా ప్రాంతంలో కూడా శ్రీ సంజీవరెడ్డి పర్యటిస్తారు.

75 లక్షల పార్టీ నిధి

అధికార పక్షం నాయకులు 75 లక్షల రూపాయల పార్టీ నిధి సేకరించినట్లు అనధికారికంగా తెలుస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇది పేదలతో ప్రతి మంత్రి కాము పది లక్షల రూపాయలు సేకరించాడని అన్నారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితినని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

ఈ పరిస్థితి మరింతగా కొనసాగించడానికి అనుమతించరాదని అన్నారు.

దీనికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎవరో ఒకరు ముందుకు వస్తారని "ప్రజలు పర్యవేక్షణలో పాలనా పద్ధతులను మార్చుకోవడానికి ఎదురుచూస్తున్నారు. అధికారాన్ని ప్రధాని అయుధంగా వినియోగిస్తున్నారు" అని అన్నారు.

కీలకమైన సమస్యలపై కూడా ప్రధాని భిన్న వైఖరులను గైకొంటున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పాకిస్థాన్‌కు అమెరికా అయుధాలను సప్లయిచేస్తే మిత్రగా కేకలు పెడుతున్నారని, అదే రష్యా చేస్తే మౌనంగా వున్నారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.



కలకత్తారేవు శత వార్షికోత్సవాల సందర్భంలో విడుదలచేసిన తపాలాబిళ్ళల ఆల్బంను కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా రాష్ట్రపతి శ్రీ గిరికి చూపిస్తున్నప్పటి దృశ్యం

పార్వతీపురం నక్సలైట్ కుట్ర కేసులో ఛార్జిషీటు

బెంగాల్ అగ్రనాయకులతో సహా 140 మందిపై దాఖలుచేసినట్లు మంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 21—

నక్సలైట్స్ కుట్ర కేసుగా చెప్పబడుతున్న కేసులో పశ్చిమ బెంగాల్ నక్సలైట్ అగ్రనాయకులు చారు మజుందార్ ప్రభృతులతోపాటు మొత్తం 140 మంది నిందితులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్టోబర్ 12 వ తేదీన పార్వతీపురం మేజిస్ట్రేట్ కోర్టులో నేరారోపణ పత్రం దాఖలు చేసింది.

ఈ నిందితులే ప్రభుత్వంపై పోరాటం చేయడానికి కుట్ర చేశారని ఆరోపిస్తూ వేరుగా గుర్తింపుకొంది నిందితులపై మరొక ఛార్జిషీటు అదే కోర్టులో దాఖలు చేశారు.

నేటి ఉదయం అత్యవసరంగా ఏర్పాటు చేసిన వార్తా విలేకరుల సమావేశంలో హోం మంత్రి శ్రీ వెంగళరావు ఈ విషయాలు ప్రకటించారు.

ఈ కేసులో మొత్తం తొమ్మిది వందల మందిని సాక్షులుగా చూపారు. పెద్దఎత్తున దస్తావేజులు దాఖలు చేశారు.

నిందితులపై నేరారోపణల వివరాలను వెల్లడిస్తూ 1968 అక్టోబర్ నుంచి ఈ సంవత్సరం అక్టోబరు వరకు నక్సలైట్స్ ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాలలో 48 హత్యలు, 83 దోపిడీలు, 99 సార్లు పోలీసులపై దాడులు జరిగాయని, 15 సందర్భాలలో వ్యక్తులను అపహరించారని శ్రీ వెంగళరావు చెప్పారు.

మొత్తం ఆరు లక్షల రూపాయలను నక్సలైట్స్ దోచుకున్నారని అయన అన్నారు. వ్యక్తులను అపహరించినందుకు వారి నుంచి "ప్రజా కోర్టులు"లో వసూలు చేసి మరణశిక్షలు, జరిమానా, పరువు వారికి రోజు రూపాయ కట్టేలా చేయవలసి అయన అన్నారు.

1967 ఎప్రిల్‌లో మార్క్సిస్టు పార్టీనుంచి విడిపడిన వారు కొందరు మార్క్సిస్టు లెనినిస్టు పార్టీగా ఏర్పడ్డారని వారిని నక్సలైట్స్ అంటున్నారని అయన అన్నారు.

చౌదరి తేజేశ్వరరావు, పి. కృష్ణమూర్తి, ఎర్రబోలు దాదుమజుందార్ అదేశాల మేరకు 1968 అక్టోబరులో శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడులో సమావేశమై పర్వత శిక్షణలను నిర్వహించడానికి మరియు అవసరమైన ఏర్పాట్లు చేయాలని పోరాటం ప్రారంభించాలని నిర్ణయించారని మంత్రి వివరించారు.

"మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ జిల్లా కార్యదర్శులు మరియు జిల్లాల నుంచి ఎంపికైన వారంతా కార్యదర్శులు శ్రీకాకుళం జిల్లాకు ఎంపికైన

(మిగతా 3 వ పేజీలో)

సిద్దిపేట ఉపఎన్నిక

తెలంగాణా ప్రజాసమితి తరఫున శ్రీ మదన్ మోహన్ నామినేషన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 21—తెలంగాణా ప్రజాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మదన్ మోహన్ సిద్దిపేట ఉపఎన్నికలో తెలంగాణా ప్రజాసమితి అభ్యర్థిగా పోటీ చేయడానికి నేడు నామినేషన్ దాఖలు చేశారు.

ఈ ఉపఎన్నికలో మొత్తం ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుచేయడానికి గడువు నేటితో ముగిసింది. ఉపసంహరణ 24 వ తేదీ లోపుగా జరగాలి.

నామినేషన్లు దాఖలుచేసినవారి పేర్లు: శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు. (కొత్తకాంగ్రెస్), శ్రీ గుడుపాటి (కమ్యూనిస్టు) శ్రీ మదన్ మోహన్. శ్రీ ఎల్లారెడ్డి. శ్రీ మహేంద్రరెడ్డి (ప్రజాసమితి). శ్రీ గోపాలరావు. శ్రీ రామవతీరావు (ఇండిపెండెంట్లు).

పోలింగ్ నవంబరు 15 వ తేదీన జరుగుతుంది.

"ప్రజల ఆరోగ్యరక్షణకు అణు వైద్య శాస్త్రం"

"న్యూ క్లియర్ మెడిసిన్" సంస్థ ద్వితీయ మహాసభను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 21—

అణ్వస్త్ర యుద్ధంవల్ల ఉత్పన్నమయే ప్రమాదాలను, వాతావరణం కలుషితం కావడాన్ని, జనాభా పెరుగుదలను నిరోధించేందుకు ముందుకువచ్చి తగు పథకాలను రూపొందించ వలసిందిగా రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి నేడు వైద్య నిపుణులకు, శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ విజ్ఞాన భవన్‌వద్ద భారత "అణు వైద్య సంస్థ" ద్వితీయ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ శ్రీ వి. వి. గిరి ఈ మాదన చేశారు.

ఈ మహాసభకు దేశమంతటి నుంచి సుమారు 150 మంది అణు శాస్త్రవేత్తలు వైద్యులు, సైంటిస్టులు, వైద్య పరిశోధన శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు. విదేశాల నుంచి కొంతమంది విదేశీ నిపుణులు కూడా పాల్గొంటున్నారు.

భారత అణు వైద్యసంస్థ ఈ ఏడాది మంచి కొత్తగా ఇవ్వదలచిన ప్రత్యేకమైన పతకాన్ని రాష్ట్రపతి శ్రీ గిరి భారత అణు శక్తి కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్ సారాభాయికి బహూకరించారు. శ్రీ సారాభాయి మహాసభలో డాక్టర్ బాబా స్మృత్యర్థం విశ్వవిద్యాలయాన్ని తదితరులందుకు ఈ పతకం లభించింది.

పారిశ్రామికవేత్త శ్రీ సిహెచ్. భాభా దర్శనసంస్థ అణు వైద్యసంస్థకు ఇచ్చినవిరాళం ఆధారంగా ఈ అవార్డు యిచ్చారు.

అణు శాస్త్ర విషయాలపై పరిశోధనా కృషి సాగించిన అణు వైద్య సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కె. సుందరంకు కూడా శ్రీ గిరి, రాష్ట్రపతి "గోల్డ్‌మెడల్" ను బహూకరించారు.

కేవలం విజయం కోసమే శాస్త్ర విజ్ఞానాభివృద్ధి మంచిదికాదని. వైద్యంలో అభివృద్ధికి యిది దోహదపడాలని శ్రీ గిరి కోరారు. కాని ప్రజల సంక్షేమం కోసం ఈ విజ్ఞాన శాస్త్ర విజయాలను వినియోగించాలన్న ఒత్తిడిగానీ, అలాటి సైద్ధాంతికపరమైన యిష్టగానీ వున్నట్టు కనబడడం లేదని శ్రీ గిరి అన్నారు.

విశ్వ జీవితంలో మానవుల అవసరాలను తీర్చేవిధంగా ఆ విజయాలను తగినంతగా వినియోగించుకోగలమన్న శక్తిని కేవలం శాస్త్ర విజయాలు చేతులు మించిపోకుండా జాగ్రత్తపరచాలని శ్రీ గిరి కోరారు.

(మిగతా 3 వ పేజీలో)

రష్యాచే చంద్ర దిశగా జాండ్-8 ప్రయోగం

స్వయంచాలిత కేంద్రంలో యంత్రాలు సవ్యంగా పనిచేస్తున్నట్టు టాస్ ప్రకటన

మాస్కో అక్టోబరు 21—

రోదసీ పరిశోధన కార్యక్రమం క్రింద సోవియట్ యూనియన్ చంద్రుని దిశగా జాండ్-8 స్వయం చలిత (ఆటోమాటిక్) కేంద్రాన్ని ప్రయోగించినట్టు టాస్ వెలియబెట్టింది.

ఈ కేంద్రాన్ని మొదటగా విశ్వంలోనికి పంపుతూ సమ్మేళనం కక్ష్యలో ప్రవేశపెట్టి నట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

జాండ్-8 అక్టోబర్ 20వ తేదీన చంద్రుడివైపు తిరిగి, ఆ తర్వాత భూమి వైపు మార్గానికి వచ్చి, 27వ తేదీకి భూమికి తిరిగి రాగలదని అవార్తాసంస్థ తెలియచేసింది.

భారత కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నాల 12-01 నిముషాలకు ఇది భూమికి 118 వేల కిలోమీటర్ల దూరంలోవుంది.

ఈ కేంద్రం దూసుకుపోతే రేడియో సంబంధాలు సర్వంగా వున్నాయి.

ఇలెక్ట్రిక్ సమాదారం ప్రకారం ఆ కేంద్రం శాస్త్రీయ పరికరాలు సమాదారం సవ్యంగా పనిచేస్తున్నట్టు టాస్ వెలియబెట్టింది.

జాండ్ సిరీస్‌లో లోగడ 1969 ఆగస్టులో ఒక ప్రయోగం జరిగింది. ఇది చంద్రుని చుట్టూతిరిగి చిత్రాలతో భూమికి తిరిగి వచ్చింది.

జాండ్ ప్రయోగాలు 1964 లో ప్రారంభమైనవి.

జాండ్ ఒకట కుక్క ఉపగ్రహాన్ని చేరడంలో విఫలమైనది.

1965 జాండ్-2 అంగారక గ్రహం చేరలేకపోయింది.

1965 ఆగస్టులో జాండ్-3 చంద్ర మండలి అవతలివైపు చెరిపిన చిత్రాలు తీసి భూమికి ప్రసారం చేసింది.

1968లో చంద్ర మండలానికి ప్రయోగించిన జాండ్-4 విఫలమైంది అయితే దాన్ని గురించి వివరాలేవీ అధికారులు ప్రకటించలేదు.

హైదరాబాద్‌లో అంధుల పదర్శన

అలవెన్సు ఇవ్వాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,

హైదరాబాద్, అక్టోబరు 21—రాష్ట్ర ప్రభుత్వం తమకు అలవెన్సు ఇవ్వాలని కోరుతూ సుమారు 50 మంది అంధులు, ఆడగుడు అవిటివాళ్ళు నిన్న ఇక్కడ ఊరేగింపు జరిపారు.

వందలాది మంది వీరి ఆకర్షించిన ఈ ఊరేగింపుద్వారా నాంపల్లి మండి బయలుదేరి, కలెక్టరేట్ తమ కోర్కెను తెలియచేయడానికి హైదరాబాద్ వెళ్ళారు.

మలంకార్ ప్రాంతంలో అధిక వర్షాలవల్ల చెడువుచు నదులను దాటడంలేగా తల్లి బిడ్డ లిద్దరునీటిలోపడి అయిదుగురు నీట మునిగి పోయి దుర్మరణం చెందినట్టు కోడికోడ వార్త.

రేపే విడుదల!
శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్
రాజి రాజి
దర్శకులు కె. ఎస్. ఆర్. దాస్ సంగీతం ఎ. పూర్ణచంద్రరావు నిర్మాత ఎ. శేషగిరిరావు
ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం!

శ్రీ విజయా టాకీస్	—	విజయవాడ
కృష్ణమహాల్	—	గుంటూరు
అలంకార్ టాకీస్	—	తెనాలి
కనకమహాల్	—	నెల్లూరు
శ్యామలా టాకీస్	—	రాజమండ్రి
విజె టాకీస్	—	కాకినాడ
శ్రీ నటరాజ పిక్చర్ ప్యాలెస్	—	మచిలీపట్టణం
రమామహాల్	—	ఏలూరు
శ్రీ గంగామహాల్	—	గుడివాడ
జయరాం టాకీస్	—	ఒంగోలు
భవానీ థియేటర్	—	చీరాల
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	—	భీమవరం
రాయల టాకీస్	—	తణుకు
ప్రభాత టాకీస్	—	కాకినాడ
శ్రీ శ్రీనివాసమహాల్	—	శ్రీకాకుళం
అలంకార్ టాకీస్	—	విజయనగరం
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్	—	అమలాపురం
శ్రీ పరమేశ్వర పిక్చర్ ప్యాలెస్	—	అనకాపల్లి
★	★	★ ★
శాంతి	—	హైదరాబాదు
అంజలి	—	సికింద్రాబాద్
రాజరాజేశ్వరి టాకీస్	—	వరంగల్లు
శ్రీనివాస మహాల్	—	ఖమ్మంమెట్టు
అశోక్ టాకీస్	—	నిజామాబాద్
★	★	★ ★
రాయల్ పిక్చర్ ప్యాలెస్	—	కడప
అలంకార్ టాకీస్	—	కర్నూలు
ముబారక్ టాకీస్	—	బళ్ళారి
నీలం థియేటర్	—	అనంతపూర్

త్వరలో :

విశాఖపట్టణం	—	తిరుపతి



1970 అక్టోబర్ 22 గురువారం
శ్రీ పార్థివనామసంవత్సర ఆశ్వయుజ బ॥ అష్టమి
అష్టమి: రా॥ 9-22 పుష్యమి పూర్తి
వర్జ్యం: మ॥ 1-13 మంచి 2-00 వరకు

1970 అక్టోబర్ 23 శుక్రవారం
శ్రీ పార్థివనామసంవత్సర ఆశ్వయుజ బ॥ నవమి
నవమి: రా॥ 11-52 పూర్వమి: ఉ॥ 8-02
వర్జ్యం: రా॥ 10-28 మంచి 12-17 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

పాక్ నాయకుల ప్రగల్భాలు

ఏదైనా మంచిపని చేసినప్పుడు దానికి బాధ్యత తనదేనని చాటుకొనగోరడం మానవసహజం. కాని, పాకిస్తాన్ నాయకుల ప్రవర్తన ఇందుకు భిన్నంగా వుండి వింత కలిగిస్తున్నది. ఒక చెడుపనికి తాను బాధ్యుడనంటే తాను బాధ్యుడనని వారిలో వారు వివాదాలకు పోతున్నారు.

1965 లో కాశ్మీర్‌పై రెండవసారిగా దురాక్రమణకు పాకిస్తాన్ ఉద్యమించింది దీనికి తానే బాధ్యుడనని మాజీ విదేశాంగ మంత్రి భుట్టో చెప్పుకుంటున్నాడు. అది నిజంకాదని, తనదే ఆ ఘనత అని ఎయిర్ మార్షల్ నూర్ ఖాన్ వాదిస్తున్నాడు.

పీ రిరువురిలో ఎవరు 1965 నాటి ఇండో పాక్ యుద్ధానికి ప్రారంభకు లన్నవిషయం మనకు అక్కరలేదు ఒక దొంగ మరొక దొంగను బయటపెట్టినట్టు వీరిరువురు కలిసి ఆనాటి యుద్ధం ప్రారంభం కావడానికి పాకిస్తాన్‌దే బాధ్యత అన్న విషయం బయటపెడుతున్నారు

అయితే, ఇది వారు వెల్లడి స్తేగాని మనకు తెలియని విషయం కాదు. దేశ విభజన జరిగిన నాటినుంచి పాకిస్తాన్‌కు కాశ్మీర్‌పై దురాశలున్నాయి దాన్ని బలప్రయోగంతో కబళించాలని అది ప్రయత్నిస్తూనే వున్నది.

1947 లోనే అది కాశ్మీర్‌పై దురాక్రమణ చేసింది. దానికి బాధ్యుడు తమ కాయిదే ఆజం జిన్నాయేనని ఇదే సందర్భంలో భుట్టో అంగీకరించాడు అదేవిధంగా 1965 నాటి యుద్ధాన్ని ప్రారంభించినది పాకిస్తానే నన్న మన వాదాన్ని ఇప్పుడు భుటో అంగీకరిస్తున్నాడు.

అందుచేత భుట్టో ప్రకటనద్వారా మనం తెలుసుకుంటున్న కొత్త విషయం ఏమీ లేదు. ఇండో-పాక్ యుద్ధం జరుగుతున్న రోజులలో అప్పటి బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఆ యుద్ధానికి బాధ్యత ఇండియాదేనని బాహాటంగా ఆరోపించారు. దానికి సమాధానం ఇన్నాళ్ళకు పాకిస్తాన్‌నుంచే రావడం ప్రపంచ దేశాలు ముఖ్యంగా గమనించవలసిన విషయం

పాకిస్తాన్‌లో త్వరలో మొదటిసారిగా పరోక్ష ప్రాతిపదికపై ఎన్నికలు జరుగనున్నాయి పన్నెండేళ్ళుగా అది మిలిటరీ నాయకత్వం క్రింద వున్నది. దాని స్థానంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం రానుండడం సంతోషించదగింది.

కాని, ఆ విధంగా రానున్న ప్రభుత్వం ఇండియాపట్ల ఎట్టివైఖరి అవలంబించనున్నదో చెప్పలేము ఎన్నికలలో భుట్టో, నూర్‌ఖాన్ మొదలైన భారత విద్వేషులు పోటీచేస్తున్నారు. ప్రజలలో మరింతగా భారత విద్వేషం రెచ్చగొటి వోట్లు సంపాదించుకొనడానికే వారు ఇటి విచిత్ర వివాదాలను లేవనెత్తుతున్నారు. వీటివిబట్టే వారి యుద్ధోన్మాదాన్ని గ్రహించవచ్చు

ఇండియాతో పాకిస్తాన్ యుద్ధం వెయ్యి సంవత్సరాలైనా కొనసాగుతూనే వుంటుందని, కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేవరకు రాము విశ్రమించబోమని అప్పటిలో భుట్టో ప్రగల్భాలు పలికాడు. తాష్కెంట్‌లో ఇండియాతో ఒడంబడిక జరిగకుండా చెయకుండా అతడు శతవిధాల ప్రయత్నించాడు. ఇంతటి యుద్ధోన్మాదులు అధికారానికి రావడమే జరిగితే ఇండియా పట్ల పాకిస్తాన్ వైఖరి మారుతుందని కలలో నైనా ఊహించడం కష్టం.

కాని, ఇటువంటి యుద్ధోన్మాదులు అధికారంలోనికి రాగల అవకాశం వున్న దేశానికే అమెరికా ఆయుధ సహాయం చేయడానికి ఇటీవల నిశ్చయించింది. పాకిస్తాన్ ఇప్పటికే చైనా, రష్యా తదితర దేశాలనుంచి ఆయుధాలను సేకరించి, తన సైనిక శక్తిని పెంచుకున్నది వాటికి అమెరికన్ ఆయుధాలు కూడా తోడైతే, పాకిస్తాన్ యుద్ధోన్మాదం ఎక్కడికి దారితీయగలదో చెప్పలేము

చంద్రమండలంపై వాయు ప్రేలుడు

అమెరికన్ శాస్త్రవేత్త వెల్లడి

హోస్టన్, అక్టోబర్ 21—నవంబర్ 28 రోజులకు ఒకసారి చంద్రోపరితలం అడుగున వాయు ప్రేలుడు జరుగుతూ వుంటుందని, దానివల్ల చంద్రమండలంపై కొద్దిపాటి భూకంపం సంభవిస్తూ వుంటుందని హవాయి యూనివర్సిటి భూభౌతిక శాస్త్రవేత్త డాక్టర్ గార్డన్ మీడ్ వారీ కనుగొన్నారు.

ఈ ప్రేలుడు సంభవించినప్పుడే ఎడువు.పిలం రంగులో మెరుపులు వస్తూ వుంటాయని, ఇవి భూమిపుడికి కూడా కనబడతాయని ఆయన అన్నారు.

అమెరికా సైన్స్ అకాడమీ పత్రుల మధ్యేశంలో ప్రసంగిస్తూ దీనికి సంబంధించిన సాక్ష్యం అపోలో-12 చంద్రోపరితలంపై వదలివచ్చిన సీస్మో మీటర్ పంపే సంకేతాలద్వారా సేకరించడం జరిగిందని ఆయన పత్రికలకు చెప్పారు.

చంద్రగోళం భూమిచుట్టూ తిరిగే సరికిలో భూమికి అత్యంత సమీపంగా వచ్చిన సమయంలో ఈ ప్రేలుడు సంభవిస్తూ వుంటుందని ఆయన అన్నారు.

చంద్రమండలం భూగర్భంలో వాయువు రిజర్వాయర్ వుండివుండవచ్చునని చంద్రగోళం భూమిని సమీపించిన ప్రతిసారి భూమి ఆకర్షణశక్తి ఫలితంగా ఈ వాయువు కొంత బయటకు వస్తూ వుండివచ్చునని ఆయన చెప్పారు.

అపోలో —16 యాత్రికులు

చంద్రమండలంలో డెస్కార్టెస్ క్రేటర్ సమీపంలో దిగుతారట

వాషింగన్, అక్టోబర్ 21— అపోలో 16 అపోలో-17 యాత్రికులు బహుశ చంద్రమండలంలోని డెస్కార్టస్ క్రేటర్, మారియస్ వర్తకం వద్ద దిగాలరని నాసా అధికారులు నిన్న ధృవపరచారు.

అయితే ఈ విషయంలో తుదినిర్ణయాన్ని స్థల నిర్ణయక కమిటీ ప్రకటించగలదని ఒక ప్రతినిధి చెప్పాడు.

వచ్చే ఫిబ్రవరిలో అపోలో 14 యాత్రికులు చంద్ర మధ్యరేఖ ప్రాంతమైన ఫ్రామారో క్రేటర్ వద్ద దిగుతారని ఆయన చెప్పారు. అపోలో-11, 12 యాత్రికులు ఇక్కడి దిగారు.

వచ్చే సంవత్సరం జూలైలో చంద్ర మండల యాత్రకు వెళ్ళే రోవర్ స్కాట్ జేమ్స్ ఇర్విన్ "వర్ష సముద్రానికి దక్షిణంగా దిగుతారు.

చంద్రశిలల అదృశ్యం

తపాలశాఖవారి జాప్యం కారణం కావచ్చునట

వాషింగన్ అక్టోబర్ 21— గత సెప్టెంబరులో అపోలో-12 తెచ్చిన చంద్ర శిలలలో రెండు తపాలా బట్వాడాలో ఎక్కడో తప్పిపోయినట్లు తెలుస్తున్నదని నాసా అధికారులు వెల్లడించారు

హోస్టన్ సమీపంలోని నాసాపు సంబంధిత తపాలాలో పంపబడిన పీట్ బట్వాడా ఇంతవరకు జరగనేలేదని, ఈ జాప్యంపై పరిశీలన జరపాలని నాసా అధికారులు తపాలా శాఖ వారికి అడిగినట్లు తెలుస్తున్నది

కేరళ యూనివర్సిటీ చట్టం

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా కొత్తబిలు ప్రతిపాదిస్తారట

తిరువనంతపురం, అక్టోబర్ 21—ప్రయివేట్ కాలేజీల విద్యార్థులు అల్లర్లకు పాల్పడుతూ చేసుకుంటూ ఉద్యోగులను పరిపాలన జరిపే ఉమ్మడి తంత్రం ట్రిబ్యునల్‌ను నెలకొల్పడానికి అవకాశం కల్పించే బిలును ప్రతిపాదించాలని కమ్యూనిస్టు యునైటెడ్ ఫ్రంట్ కు, కాంగ్రెసుకు సంబంధించిన ఉన్నతాధికారుల సంఘం నిన్న నిశ్చయించింది.

ఈ మేరకు కేరళ యూనివర్సిటీ చట్టంలో పొందు పరచిన సవరణలను వెల్లడించవలసి ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అక్టోబరు 22వ తేదీన ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలోనే ఈ బిలును చర్చకు తీసికొని రాగలమని కమిటి కన్వీనర్ శ్రీ ఎ. కె. ఆంటోనీ తెలియజేశారు

'శ్రీ గఫార్ ఖాన్ పార్టీకు తిరిగివెళ్ళే సమస్య లేదు'

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— కడచిన ఏడు సంవత్సరాలుగా దాదాపుగా వుంటున్న ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు పాకిస్తాన్‌కు తిరిగి వెళ్ళే ఉద్దేశం లేదని "డాన్", పత్రిక వ్రాసింది ఒడాయిఖిన్యాగార్ (పఠాన్ కీ) నాయకుడైన శ్రీ గఫార్ ఖాన్‌ను యిటీవల కొంతమంది పాకిస్తానీయులు కలుసుకొనగా, ఈ విషయం ఆయన చెప్పారని ఆ పత్రిక వ్రాసింది

ఇక ఎనభయం అయిన ఖాన్‌గారు నేడు చేస్తూ ఆఫ్ఘనిస్తాన్‌లోనే వుండదలచినట్లు ఆ పత్రిక వ్రాసింది. అప్పుడప్పుడు పాకిస్తాన్‌ను ఆయన సందర్శించవచ్చు. కాని అయన శాశ్వతంగా పాకిస్తాన్‌కు వచ్చే సమస్యలేదని వ్రాసింది.

ఈజిప్టు కొత్త ప్రధానిగా డాక్టర్ మహమూద్ ఫౌజీ

ప్రెసిడెంట్ సాదత్ సూచనకు పాలకవర్గం పార్టీ ఏకగ్రీవ ఆమోదం

కైరో, అక్టోబర్ 21— ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాన మంత్రిగా సీనియర్ రాజనీతిజ్ఞుడైన మహ్మూద్ ఫౌజీ నియామకాన్ని నిన్నరాత్రి పాలకవర్గ పార్టియైన అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్రకమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ ఫౌజీ అతివాద, మితవాద ధోరణులకు మధ్యస్థంగావుండే రాజకీయవేత్త. కేంద్ర కమిటి పార్టీ ప్రధాన కార్యదర్శిగా సాధారణ వ్యవహారాల మంత్రియైన మాషెల్ అజల్-మార్‌ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

పై రెండు స్థానాలకు ప్రెసిడెంట్ సాదత్ సూచించిన నామినేషన్లను కేంద్ర కమిటి ధృవీకరించింది.

మూడు గంటలపేపు జరిగిన సమావేశంలో తర్వాత అనంతరం కేంద్ర కమిటి తన ఆమోదాన్ని ప్రకటించింది.

నిక్సిమానియాలో శాంతి ప్రయత్నాలకు అమెరికా ఇజ్రాయెలులో నిరంతరం అడ్డంకులు కల్పిస్తున్నాయని వాగ్వివాదాలను తాడు మాడు చేసున్నాయని ప్రెసిడెంట్ సాదత్ ఈ సమావేశంలో ఆరోపించాడు. కాల్పుల విరమణను ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తున్న విషయాన్ని అమెరికా విస్మరించుచున్నదని ఆయన అన్నాడు.

ఇంతకు ముందు స్వదేశీయ వ్యవహార ప్రెసిడెంట్, ప్రధాన మంత్రి పదవులను తానే నిర్వహించుచూ వుండేవాడు.

డాక్టర్ ఫౌజీ అంతర్జాతీయ వర్గాలలో చాకచక్యం, సమతుల్యతగల మధ్యవర్తి విధానపు ప్రతిష్ఠను గడించుకొన్నవారు. వరూక్ రాజు కాలంలో అర్థర్థి ఈజిప్టు ప్రభుత్వంలో మిగతా వారు పోగా మిగిలినవారిలో ఈయన ఒక్కరే.

అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర కమిటి ధృవీకరణ అనంతరం ప్రెసిడెంట్ హౌస్ డిక్రీ జారీచేస్తూ, ప్రధాన మంత్రి డాక్టర్ ఫౌజీ నాయకత్వాన ఈజిప్టు నూతన మంత్రివర్గం ఏర్పడినట్లు ప్రకటించారు.

ఈ మంత్రివర్గంలో 32 మంది మంత్రులుంటారు. జాతీయ వ్యవహారాలమంత్రి కడచిన ఆదివారంనాడు రాజీనామా ఇచ్చిన మహమ్మద్ హైకల్ మినహా మిగతా వారంతా నాసర్ క్యాబినెట్‌లో వున్నవారే

హైకల్ స్థానంలో, ఇంతకుముందు విదేశాంగ వ్యవహారాల సేట్ మంత్రిగా వున్న మహ్మద్ వయీల్‌ను నియమించారు కొత్త మంత్రివర్గంలో ఈ సేట్ మంత్రి పోస్టును రద్దు చేశారు.

మూడవ ప్రభుత్వానికి ఉపాధ్యక్షుడు లేడు.

డాక్టర్ ఫౌజీ రాజకీయ జీవితం

అరబ్ రిపబ్లిక్ నూతన ప్రధాని డాక్టర్ ఫౌజీ కడచిన 43 సంవత్సరాలుగా దౌత్య రంగంలో వున్నాడు

1923 లో రోమ్‌లో రాయబార కార్యాలయం కార్యదర్శిగా డాక్టర్ ఫౌజీ తన దౌత్యజీవితం ప్రారంభించాడు.

అమెరికా, ఫ్రాన్స్ ఇథియోపియాలలో ఆయన అనేక పదవులలో వున్నాడు. తదనంతరం 1945లో ఐక్యరాజ్య సమితిలో ఈజిప్టు రాయబారిగా నియమితుడైనాడు.

ఇజ్రాయెల్ రాజ్యం ఏర్పడే సమయంలో డాక్టర్ ఫౌజీ సమితిలో ఈజిప్టు ప్రధాన ప్రతినిధిగా వున్నాడు.

నాలుగు సంవత్సరాల తర్వాత ఆయన భద్రతా సంఘంలో ఈజిప్టు ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించాడు.

దేశంలో రాజకీయం రద్దు అయిన తదుపరి, 1952 లో ఆయనను లండన్‌లో రాయబారిగా నియమించాడు మూడు నెలల అనంతరం ఆయన ఈజిప్టు విదేశాంగ మంత్రిగా ఎన్నికైనాడు.

1957 వరకు డాక్టర్ ఫౌజీ విదేశాంగ మంత్రిగానే వున్నాడు. ఆ తదుపరి ఆయన ఇన్నిసార్లుగా నియమితులైనారు.

ఆ తదుపరి ఆయనను నాసర్ తన విదేశాంగ వ్యవహారాల సలహాదారుడుగా నియమించాడు.

1952 నుంచీ ఈజిప్టు ప్రభుత్వం విదేశాలతో రుదుద్భుతున్న అన్ని ఒప్పందాలలోను డాక్టర్ ఫౌజీ పాత్ర వుంది

1964లో ఈజిప్టు రాజ్యాంగం ముసాయిదా రచనలో ఈయన చేయివుంది.

డాక్టర్ ఫౌజీ అరబ్, ఇంగ్లీషు భాషలే గాక, ఫ్రెంచి ఇటాలియన్, స్వాహిలీ భాషలు కూడా మాటాడగలడు. ఇథియోపియా అధికారభాషయైన "అమ్హారిక్" కూడా కొంతవరకు తెలుసు

బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో ఏషియన్ దేశాల విదేశాంగ సభ సన్నాహక సంఘం సమావేశానికి డాక్టర్ ఫౌజీ అధ్యక్షత వహించాడు.

డాక్టర్ ఫౌజీ ముగ్గురు పిల్లల తండ్రి. ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు. ఫౌజీ వయస్సు 70 సంవత్సరాలు.

జోర్డాన్‌లోని రాష్ట్ర పద్ధతుల్లో పోరు

అమ్మాన్, అక్టోబర్ 21—సిరియా సరిహద్దులలోవున్న "రాష్ట్ర" వద్ద కొత్తగా మళ్ళీ పోరు ప్రారంభమైంది. ఇక్కడి జోర్డాన్ సైన్యం పటాలం కొట్లాట సాగిస్తున్నట్లు లబ్ ఉన్నతాధికార కార్యాలయం సంఘం సన్నిహితవర్గాలు తెలిపాయి.

ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు

విశాఖకు తూర్పుగా తుపాను కేంద్రీకృతమై వున్నదట

మద్రాసు, అక్టోబర్ 21— బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను నేటి ఉదయం 8-30 గంటలకు విశాఖపట్నానికి తూర్పుగా సుమారు 400 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై వుంది. అది మరింత ఉధృతమై ఆగ్నేయదిశగా పయనించవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలి వీచవచ్చు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలలో ఒక మోస్తరు వాన మొదలు కొని భారీవర్షాలు పడవచ్చు. మిగిలిన ఆంధ్ర ప్రాంతంలో తేలికపాటి జల్లులు మొదలు కొని ఒక మోస్తరు వర్షాలు కురవవచ్చు.

రానున్న ఇరవైనాలుగు గంటలలో ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో విస్తృతంగా వర్షాలు పడవచ్చు

కేరళ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక

రెండు నామినేషన్‌లు దాఖలు

తిరువేంద్రం, అక్టోబర్ 21— కేరళ అసెంబ్లీ స్పీకరు పదవికి పోటీచేయడానికి ముస్లింలీగు చెందిన శ్రీ కె.ఎం.కె హాజీ, కేరళ కాంగ్రెసుకు చెందిన శ్రీ ఎ.సి జాకోబు నామినేషన్లను దాఖలుచేశారు.

స్పీకర్ ఎన్నిక రేపు జరుగుతుంది.

కాబోయే స్పీకరుగా శ్రీ టి. ఎ మజీద్ (కమ్యూనిస్టు) చేత గవర్నర్ శ్రీ విశ్వనాథన్ నేడు ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ కె ఎం. కె. హాజీ నామినేషన్‌ను కొత్త కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టి నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ ప్రతిపాదించగా, కమ్యూనిస్టు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ బలపరచారు.

శ్రీ జాకోబ్ పేరును కేరళ కాంగ్రెసు ప్రతినిధులు శ్రీ కె. ఎం. మణి శ్రీ కె జి జాకోబ్ ప్రతిపాదించారు.

రాజవోమంగి సమితి ఎన్నికలు

తిరిగి జరపాలని హైకోర్టు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 21— తూర్పుగోదావరి జిల్లాలోని ఎల్లావరం తాలూకాలో రాజవోమంగి వందాయతీ సమితికి చెందిన గిరిజన సర్పంచు శ్రీ ఏ. తమ్మనదొర దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను నిన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ ఏ. కొండయ్య అంగీకరించారు.

కొత్తగా ఎన్నికలు జరపాలని కూడా న్యాయమూర్తి ఆదేశించారు

ఎనిమిది గ్రామ పంచాయతీలకు సర్పంచులుగా, సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గిరిజనేతరులు ఎన్నిక కావడాన్ని పిటిషనర్ సవాలు చేశారు.

శ్రీ ఉండివల్లి మాణిక్యం, తదితరులు ఈ పదవులకు ఎన్నిక కావడానికి తగిన అర్హతలు కలిగివుండలేదని, అందుచేత వారి ఎన్నిక చెల్లనేరదని న్యాయమూర్తి తన తీర్పులో ప్రకటించారు.

ఈ వివాదానికి సంబంధించిన గ్రామ పంచాయతీలకు సమితికి తిరిగి ఎన్నికలు జరపాలని, పిటిషనర్లకు ఖర్చులు చెల్లించాలని కూడా న్యాయమూర్తి ఆదేశించారు.

పిటిషనర్ తరపున అడ్వకేట్లు శ్రీ ఎస్. భాస్కరరావు శ్రీ కె. చౌదరి వాదించారు.

తంతి-తపాలాశాఖలలో కొన్ని పదవులకు స్థానికంగా రిక్రూట్‌మెంట్

—నిబంధనలు పునఃపరిశీలనలో వున్నవట

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— తంతి, తపాలా శాఖలలో కొన్ని రకాల ఉద్యోగాలకు స్థానిక అభ్యర్థులను రిక్రూట్ చేసుకోవడానికి సంబంధించిన నిబంధనలను పునఃపరిశీలించనున్నట్లు కేంద్ర సమాచార మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడిక్కడ చెప్పారు.

పదిరోజుల్లో నాల్గవ తరగతి ఉద్యోగాలకు రిక్రూట్‌మెంటు స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారా జరుగుతున్నదని ఆయన చెప్పారు

ఈ ఎక్స్ఛేంజీలలో తమ పేర్లు నమోదై వున్న వారు ఈ రిక్రూట్‌మెంట్ అవకాశాలను వినియోగించుకోవచ్చునని శ్రీ సిన్హా తెలిపారు.

మూడవ తరగితి ఉద్యోగాలకు సంబంధించి (క్లరికల్ ఉద్యోగాలతో సహా) ఎదిచికి రెండుసార్లు పరీక్షలు ప్రాథమికపై రిక్రూట్‌మెంటు జరుగుతుందని ఆయన తెలిపారు.

కేంద్ర కమ్యూనికేషన్లశాఖ పార్లమెంటరీ సమాలోచన సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ సిన్హా ఈ విషయాలు తెలిపారు.

తంతి - తపాలా ఉద్యోగులకు ఆ శాఖ శాస్త్రీయ భృతి క్రింద రు. 12.5 కోట్లు యిచ్చుకోవలసివున్నదని కూడా ఆయన చెప్పారు.

ఆసియా అభివృద్ధి బ్యాంకికి జపాన్ సహాయం

టోక్యో, అక్టోబర్ 21— ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రత్యేక నిధికి మూడుకోట్ల అమెరికన్ డాలర్లు (22.50 కోట్ల రూపాయలు) సహాయం చేయడానికి సంబంధించిన ఒక పత్రంమీద నిన్న సంతకాలు జరిగినట్లు ఇక్కడి ఆర్థిక శాఖ ప్రకటించింది.

ఈ ఎత్తంలో జపాన్ ఆర్థిక మంత్రి టాకియోఫుకుడా ఆసియా అభివృద్ధి బ్యాంకి అధ్యక్షుడు తాకేషి వాటనాబే సంతకాలు చేశారు.

రష్యాచే ఉప గ్రహం ప్రయోగం

న్యూఢిల్లీ అక్టోబర్ 21— సోవియెట్ యూనియన్ నిన్న మరి ఒక ఉపగ్రహం కాస్మోస్ 378 ను ప్రయోగించినట్లు వార్తా సంస్థ తెలియజేసింది.

ఎస్. ఎస్. పి. నాయకత్వంపై వివర్శ

ఉత్తరప్రదేశ్‌లో ముగ్గురు పార్టీ సభ్యుల ప్రకటన

లక్నో, అక్టోబరు 21— ఉత్తరప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్‌ను ఏర్పాటు చేయడానికి జనసంఘం, తదితర పార్టీలతో చేతులు కలిసినందుకు సంయుక్త సోషలిస్టు పార్టి నాయకత్వాన్ని నిన్న మరిముగురు పార్టీ సభ్యులు విమర్శించారు

ఉత్తరప్రదేశ్ పార్టికి చెందిన ముగురు సభ్యులు శ్రీ వసీఅహ్మద్ (ఎం.ఎల్.ఎ.)మిసిస్ సరస్వతి అమ్మాళ్, అజమీలు అమ్మాళ్ ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, ఇటి నిర్ణయం పార్టి పోనేవూర్ సమావేశం తీర్మానాలకు పూర్తిగా విరుద్ధమైనదని వాదించారు.

కాశ్మీర్ సమస్య

అపరిష్కృతంగా వున్నటు పాకిస్తాన్ ప్రెసిడెంట్ వాదన

న్యూయార్క్, అక్టోబర్ 21— తమకు సంబంధించినంతవరకు కాశ్మీర్ సమస్య సమితిముందు ఇంకా వున్నదైనదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నిన్న పేర్కొన్నారు.

ఆ సమస్య సమితి అజెండాలో వున్నదని, అపరిష్కృతంగావున్న పెక్కు సమస్యలలో అదిఒకటని, సమితి ఆ సమస్యను పరిష్కరించగలదేనని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ అన్నారు.

నిజాం కాలేజిలో సమ్మె

హైదరాబాద్, అక్టోబర్ 21— హైదరాబాద్‌లో వున్న నిజాం కాలేజి విద్యార్థులు నేడు సమ్మె చేశారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వురానిక్ హాస్టల్ విద్యార్థులపట్ల చూపిన పక్షపాత వైఖరికి నిరసనగా యీ సమ్మె జరిగినటు తెలుస్తున్నది.

కాలేజి విద్యార్థులకు, హాస్టల్ విద్యార్థులకు మధ్య జరిగిన చిన్నతగాదా చిలికి చిలికి చివరికి సమ్మెకు దారితీసింది. నేడు కాలేజికి మూసివేశారు. ప్రిన్సిపాల్ కాలేజిలో లేరు.

ప్రిన్సిపాల్ తన పాక్షిక వైఖరి మార్చుకొనంతవరకు సమ్మె కొనసాగుతుందని విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ ముఖ సూదన్ చెప్పారు.

ఆంధ్ర విజిలెన్స్ కమిషనర్ల పాత్ర

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 21— అనేక దేశాలలో విజయవంతంగా అమలుజరిపిన అంతర్విచారణ పద్ధతిని ఇండియాలో కూడా అనుసరించడం హర్షదాయకమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు పేర్కొన్నారు

విజిలెన్స్ కమిషనర్ల సమావేశాన్ని రాష్ట్రపతి ప్రారంభిస్తూ పౌరులు ఇబ్బందులను కొలగించడానికి పాలక వర్గులు పాలనా ఎర్పాట్లు సరిపోవడంలేదని అన్నారు.

అదేవిధంగా అవినీతి నిరోధానికి కూడా కొత్తగా నియమించిన విజిలెన్స్ కమిషనర్ల వ్యవస్థగంపే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

కొన్ని రాష్ట్రాలలో విజిలెన్స్ కమిషన్లను రద్దుచేయడం లేదా పనిచేయని స్థితిలో వుంచడం జరిగిందని ఇందుకు తగిన కారణం తెలియదని అన్నారు.

ప్రభుత్వ విధానాలు అనేక రంగాలకు విస్తరించడంతో ప్రభుత్వోద్యోగులు రకరకాల వత్తిడికి రాజకీయం ఇతరత్ర శక్తులు వంతమైన వత్తిడికి గురైతున్నారని రాష్ట్రపతి అన్నారు.

ఇటి వత్తిడిని ప్రతిఘటించే అధికారిని ప్రభుత్వం రక్షించాలని అదే పద్ధతిలో వత్తిడి తట్టుకోలేని అధికారి ప్రభుత్వంలో కొనసాగడానికి అర్హుడుకాదని రాష్ట్రపతి అన్నారు.

పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సప్లయి

ప్రెసిడెంట్ నిక్సన్‌తో ప్రధాని ఇందిరా గాంధి చర్చించే అవకాశం

లండన్, అక్టోబర్ 21— పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సప్లయిపట్ల ఇండియా అధికారికంగా నిరసన తెలిపింది.

1965 లో ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణ ప్రారంభిల్లడంతో అతియ దేశాలకు అమెరికన్ ఆయుధాల సప్లయిని నిలిపివేశారు.

అయితే, ఇప్పుడు పాకిస్తాన్‌కు మాత్రమే అమెరికన్ ఆయుధాల సప్లయి చేయడానికి నిర్ణయం గైకొన్నది.

పాకిస్తానికు అమెరికా ఆయుధాల సప్లయి గురించి ఇండియా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్‌తో వచ్చే వారంలో చర్చిస్తారని తెలుస్తున్నది.

అనధికారంగా పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ యాహ్యాఖాన్ కూడా హెచ్చుగా ఆయుధాలు కావాలని ప్రెసిడెంట్ నిక్సన్‌ను కలుసుకొని కోరారుండు.

పాకిస్తాన్ పై కొంత రాజకీయమైన వత్తిడి తీసుకురావడానికి అమెరికా ఈ చర్య గైకొన్నట్లు దౌత్యవర్గాల ద్వారా తెలియవచ్చింది.

అమెరికా ఆయుధాలను సప్లయి చేయకపోతే జనరల్ యాహ్యాఖాన్ చైనా, రష్యాల సహాయాన్ని స్వీకరించే అవకాశం వుంది. అట్టి అవకాశం లేకుండా చేయడానికి అమెరికా ఈ చర్య గైకొన్నది.

సమితి లక్ష్యాల సాధనకు కృషి

పాకిస్తాన్ ప్రెసిడెంట్ వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 21— సమితి తన లక్ష్యాలను సాధించలేదని, అందుచేత సమితి ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నిన్న పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ యాహ్యాఖాన్ నిన్న ఇక్కడికు వచ్చారు.

ఆయన కెనడి విమానాశ్రయం వద్ద ఒక ప్రకటన చేస్తూ సమితి లక్ష్యాల సాధనకు తీవ్ర కృషి జరగకపోతే సమితి ఏర్పాటు అర్థరహితమవుతుందని అన్నారు.

వార్ మ్యూజియం ఏర్పాటుకు ప్రతివాదన

రక్షణ శాఖ పరిశీలన

డెహ్రాడూన్, అక్టోబర్ 21— యుద్ధరంగాలను ఉత్తేజితులను కావించడానికి "వార్ మ్యూజియం"ను నెలకొల్పే ప్రతిపాదన గురించి రక్షణ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నట్లు సహాయ మంత్రి శ్రీ ఎస్. ఎస్. మహిదా తెలియజేశారు.

రక్షణ రిజర్వు నిధులనుంచి ఈ విధమైన మ్యూజియంను ఎలా అయినకు కొంత డబ్బు కేటాయించాలని భావిస్తున్నట్లు అయితే మొన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

న్యూఢిల్లీలో, ముఖ్యంగా ఇండియాగేటు వద్ద "వార్ మెమోరియల్"ను ప్రతిష్ఠించాలని ఆయన సూచించాడు జాతి సమైక్యత గౌరవ ప్రతిష్ఠలకోసం అమరులు చూపిన అద్భుత త్యాగాలకు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుకోవడానికి ఇటి స్మారకచిహ్నం అవసరమని ఆయన పేర్కొన్నాడు

డెహ్రాడూన్ మిస్సోరీలో మూడు రోజులపాటు నిర్వహించిన సంగ్రహ శ్రీ మహిదా మీటింగ్ ఆకాడమీ. అర్థి నిన్న వ్యాపారి రిని నౌకాదళ కార్యాలయాన్ని అటవీ పరిశోధన సంస్థను సందర్శించాడు.

"ఈసారి యుద్ధంవస్తే ఇజ్రాయెల్‌దే విజయం"

విదేశాంగ మంత్రి ఇబన్ ప్రకటన

జెరూసలేమ్, అక్టోబర్ 21— కాల్పుల విరమణ అమలుపై ప్రస్తుత సంధానలు విఫలమైతే అది మరొక సంపూర్ణ పోరాటానికి దారి తీసినట్లయితే ఈసారి ఎత్తిమా నీయా యుద్ధంలో ఇజ్రాయెలు విజయం పొందుతానడంలో సందేహంలేదని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బా ఇబన్ నిన్న ప్రకటించాడు.

ఈ యుద్ధం "అతిపుకు తీవ్రమైన నష్టం" కలిగిస్తుందని అయన హెచ్చరించాడు.

"మాకుగా యుద్ధం కోరుకోవడంలేదు

ప్రపంచ సమస్యలపై మాస్కోలో కోసిగిన్‌తో ఇందిరా గాంధి చర్చలు

మాస్కో, అక్టోబర్ 20 — సోవియెట్ నాయకులతో తాను పెక్కు అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

మాస్కో నుంచి న్యూయార్క్ బయలుదేరే ముందు పత్రికలవారితో మాట్లాడుతూ, తమ సంభాషణలు స్వల్పకాలం జరిగినా అవి అమూల్యమైనవని తమ అన్నారు.

రెండు దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధిచెందడం పట్ల శ్రీ కోసిగిన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

సోవియెట్ యూనియన్‌లో అధికార రీత్యా పర్యటిస్తారా? అని ప్రశ్నించగా "అధ్యయనశాలలో సాధ్యపడదు" అని శ్రీమతి గాంధి సమాధానం చెప్పారు.

లెనిన్ పల్లిలో జరిగిన ఈ చర్చలలో భారత దేశం తరపున విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, ప్రధాని కార్యదర్శి శ్రీ హక్సర్, మాస్కోలోని భారత రాయబారి శ్రీ డి. పి. ధార్‌లు పాల్గొన్నారు.

సోవియెట్ యూనియన్ తరపున ప్రధాని కోసిగిన్, తాత్కాలిక విదేశాల మంత్రి శ్రీ వి. వి. కుజ్నెట్సోవ్ ఉపమంత్రి పీర్యుబిన్, విదేశాలతో ఆర్థిక సంబంధాలు చూసే కమిటీ అధ్యక్షుడు న్యాబ్‌కోవ్ ఢిల్లీలోని సోవియెట్ రాయబారి బిగ్నోవ్ పాల్గొన్నారు.

కాశ్మీర్ సమస్యలను గురించి రెండు దేశాల మధ్య సంబంధాలను గురించి చర్చించినట్లు ప్రధాని కోసిగిన్ చెప్పారు.

రెండు దేశాలకు సంబంధించిన పరస్పర అభిప్రాయాలను తెలుసుకొని, మరి అయిన అన్నారు.

ఇండియా సోవియెట్ యూనియన్ల మధ్య సంబంధాలు రెండు దేశాల ప్రజల శ్రేయస్సు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్నట్లు మేము భావిస్తున్నాము. మా సంబంధాలు మూడు దశాబ్దాలకు వ్యతిరేకంగా తట్టుకుంటున్నవి కాబట్టి ఇరుదేశాలు పరస్పరంలో ఉద్రిక్తతలు సడలించడానికి అంతర్జాతీయంగానికి మేము కృషి చేస్తాము" అని శ్రీ కోసిగిన్ చెప్పారు.

నాగరికమైనంత త్వరలో భారత ప్రధాని సోవియెట్ యూనియన్‌లో అధికార రీత్యా పర్యటించవలసిన ఆగత్యాన్ని శ్రీ కోసిగిన్ వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ప్రధాని లిమిటెడు అంతర్జాతీయ పరిస్థితిని, ముఖ్యంగా వియత్నాం అరేబియా ఇండో చైనా, యూరప్‌లో శాంతి మీదనున్న సమస్యలను గురించి సమీక్షించినట్లు పత్రికావర్గం వర్గాల వారు చెప్పారు.

పెక్కు ప్రపంచ సమస్యలపై ప్రధాని లిడుపుడు ఒక రీతి అభిప్రాయాలను వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

చర్చలు ఎలా ముందుకు కొనసాగుతున్నాయి అనే విషయం గురించి ఇండోచైనా సమస్యకు సంబంధించి వియత్నాం ప్రతినిధి శ్రీ లీ డుక్ థో మాస్కోలో 40 నిమిషాలు అనంగా పుచ్చారు.

అసలు మాస్కోనుంచి స్థానిక కాలమానం ప్రకారం 1 గం 45 నిమిషాలకు బయలుదేరారు. లండన్‌లో 4 గం 45 నిమిషాలు ఆగిన తరువాత న్యూయార్క్ బయలుదేరుతారు

ఢిల్లీలో జరిగిన వ్యవసాయ కమిషన్ సమావేశంలో కమిషన్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో సంభాషిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

"సంస్థానాధిపతి పదవి అన్ని హక్కులతో భోగమే"

సుప్రీంకోర్టులో న్యాయవాది శ్రీ ఫలీ నారీమన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 20 — సంస్థానాధిపతి పదవిని ఒక యూనిమాన్య హక్కుగా రాజ్యాంగం ఉపరితలో ఇవ్వడం జరిగింది. అందువల్ల ఈ పక్షపాతమైనదిగా పిటిషనర్ పై 32 వ అధికరణ క్రింద ఏదారిగా జరిపే అవకాశం కోరుకున్నవారి గ్వాలియర్ మహారాజా తరపున న్యాయవాది శ్రీ ఫలీ నారీమన్ సుప్రీం కోర్టులో చెప్పారు.

తమకు గుర్తింపు రద్దుచేస్తూ జారీచేసిన రాష్ట్రపతి ఉత్తరువును సవాలుచేస్తూ, మాజీ రాజాలు పెట్టుకున్న పిటిషన్ పై సుప్రీం కోర్టు పరిశీలించి మొదట మూడవ రోజు వాదనలను కొనసాగిస్తూ అయన ఈ విషయం చెప్పారు

సంస్థానాధిపతులవి యూనిమాన్యహక్కు కాదని పిటిషనరు నూరించలేదని పేర్కొంటూ అటార్నీ జనరల్ నిరేన్ డే అభ్యంతరం తెల్పారు.

సంస్థానాధిపతులుగా పిటిషనర్లు కలిగి ప్రశ్న అంశం గురించే పిటిషన్లో, రాష్ట్రపతి ఉత్తరువులో ప్రస్తావన వున్నదని, అందువల్ల పై నూతన అవసరంలేదని శ్రీ నారీమన్ పేర్కొన్నారు.

ఉత్తరువు 19 31 వ అర్టికల్‌ను అతిక్రమిస్తున్నదని పిటిషన్‌లో పేర్కొనలేదని, అందువల్ల ఎటి అంశాన్ని గురించి చెప్పనేందుకు అవసరం లేదని అయన అన్నారు.

మాజీ సంస్థానాధిపతులు, ప్రయివేటే ఆస్తి ఎక్కువగా ఉన్నది. సంస్థానాధిపతులుగా వారికి వుండే ఇతర అధికారాలు అన్నవి మూడు రకాలు అన్నట్లుగా వున్నవని అయన చెప్పారు.

సంస్థానాలు యూనియన్‌లో విలీనం కలిసిన సందర్భంలో ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అంటే ఆస్తులు ఉత్తరువుల వల్ల ఇవ్వబడ్డ సంస్థానాధిపతి అనుతో సంబంధం లేని అస్తులను స్వాధీనం చేసుకుని పరిస్థితి పట్ల శ్రీ ఫలీ నారీమన్ చెప్పారు

గ్వాలియర్ మహారాజా ఎస్టేటు రాష్ట్రం కోసం కొన్ని ప్రదేశాలు ప్రజలకు గా వ్యవహరించినవి. అనగా ఉత్తరువు వున్నంత కాలం అయిన ఈ సదుపాయాలు నిర్వహించవచ్చునని, రాష్ట్రపతి ఉత్తరువు ద్వారా అయిన గుర్తింపు లేదు చేసినందువల్ల అయిన ఇక ఆస్తిగా వుండడానికి వీలులేదని. ఇది అయిన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించడమేనని అయిన వాదించారు

రాష్ట్రపతి ఉత్తరువు ప్రతివాదులకు సంబంధించిన అంశాలకొక, ఆస్తులు, హక్కులకు సంబంధించిన అంశంగా ఎరిగి వింగాలని అయిన అన్నారు.

ప్రివీపర్సులు చాక్కు సంస్థానాధిపతులకు రాజ్యాంగాన్యాయంగా ఇవ్వబడి వున్నవి. అందువల్ల రాజ్యాంగం ఈ హక్కును వ్యయంగా ప్రసాదించడంలో అంటిపెట్టుకుని వున్న దాని కాయపరిధిని సవరించి శ్రీ ఫలీ నారీమన్ వాదించారు.

పరిశీలనలో ఉన్నదని మేము కోరిన గోపాలస్వామి పిటిషన్ పై తీర్పు కొరకు వాదించారు.

లాటరీ టిక్కెట్ అమ్మకం సమస్య

ఆంధ్రా పర్యటనలో మంత్రి సూచన

ఆంధ్రపురి, అక్టోబరు 20 — పరిధి రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన లాటరీ టిక్కెట్ల అమ్మకం పెంపుదలను రాష్ట్రాల మధ్య జరుగుతున్న పోటీ ధోరణి నుంచి అలువంటి విధానం అవసరమని అయిన చెప్పారు.

శ్రీ బల్వంత్ సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. అలువంటి పథకం అవసరం గురించి చర్చించడానికి అక్టోబరు 26 వ తేదీన తాను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పిలిచారని అయిన అన్నారు.

ఎన్నికలలో పోటీపడ్డ అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో నిర్మాణంగా ఉన్నట్టు పాకిస్తాన్ నాయక

నక్సలైట్ సిద్ధాంతకర్త శ్రీ మనోరంజన్ రాయ్ అరెస్టు

పశ్చిమబెంగాల్ ఐ. జి. ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 20— నక్సలైట్ సిద్ధాంతకర్త శ్రీ మనోరంజన్ రాయ్‌ను విన్న హాస్పిటల్లా ఆరామ్‌బేగ్ ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. మోహన్ వేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

మావో సాహిత్యాన్ని, మరి కొన్ని పత్రాలను ఆయన మంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో 300 పోలీసు స్టేషన్ లకు పైగా లెవ్ పెట్టి అమర్చుతున్నట్లు శ్రీ మోహన్ చెప్పారు. నక్సలైట్ దాడులలో మహిళలను ఉపయోగిస్తున్నారా? అని ప్రశ్నించగా, అట్టి వార్తలు తమకు ఇంత వరకు అందలేదని ఆయన చెప్పారు.

సైనిక, పౌర అధికారుల సమావేశం

పశ్చిమబెంగాల్‌లో సైనిక పౌర ఉన్నతాధికారులు వేడిక్కడ సమావేశమై రాష్ట్రంలో నక్సలైట్ దౌర్జన్య దర్యలను గురించి చర్చించారు.

ఈ సమావేశానికి హోం శాఖలో గవర్నర్ సలహాదారు శ్రీ ఎం.ఎం. బసు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో కాము శాంతి భద్రతల పరిస్థితిని గురించి సమగ్రంగా సమీక్షించామని చెప్పారు. కాని చర్చలను వెల్లడించడానికి శ్రీ బసు నిరాకరించారు.

ఫ్రాన్సు బ్యాంకి రేటు తగ్గింపు

పారిస్, అక్టోబర్ 20— ఫ్రాన్సు బ్యాంకి రేటును 7.5 శాతంనుంచి ఏడుశాతంకు తగ్గించినట్లు వేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

"అష్టసూత్ర కార్యక్రమం అమలులో విఫలమైతే రాజీనామా చేస్తాను"

—యు. పి. ముఖ్యమంత్రి ప్రకటన

అలహాబాద్ అక్టోబర్ 20— సంయుక్త విధాయక్ దళ్ ఆమోదించిన అష్టసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపడంలో విఫలమైతే తన పదవికి రాజీనామా చేయగలనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నేడిక్కడ చెప్పారు.

సంయుక్త విధాయక్ దళ్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఎస్ వి. డి. ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించవలసిన బాధ్యత కేవలం ముఖ్యమంత్రిపై మాత్రమే లేదని. ఎస్. వి. డి లోని భాగస్వాములందరూ అందుకు బాధ్యత వహించవలసి వుంటుందని శ్రీ సింగ్ చెప్పారు.

స్వాతంత్ర్యం వచ్చి 23 సంవత్సరాలైనప్పటికీ దారిద్ర్యాన్ని నిర్మూలించలేక పోవడంపట్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

సామాన్య ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి చాలా తక్కువ కృషి జరిగినదని ఆయన అన్నారు.

కాము సామాన్య మానవుడనని, తన ఎరిమిత్రులు తనకు తెలుసునని శ్రీ సింగ్ చెప్పారు.

ఎమర్జెన్సీకాలంలో అష్టసూత్ర కార్యక్రమాన్ని అమలు జరపడానికి తనశాయశక్తులా ప్రయత్నింపగలనని, ఇందుకు ఎస్, వి. డి లోని భాగస్వాముల సహకారాన్ని కాము కోరుతున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

హరిజన సంక్షేమ పథకాలలో భాగంగా వ్యవసాయ కూలీల కాలనీలను ఏర్పాటు చేసే ప్రతిపాదన గురించి కేరళ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తిరువేంద్రం వార్త.

ఉత్తరప్రదేశ్‌లో విద్యార్థి సంఘాల సభ్యత్వం సమస్య

ఆర్డినెన్స్ రద్దు విషయం పరిశీలనకు ముఖ్యమంత్రి సుముఖత

లక్నో, అక్టోబర్ 20— రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలలో నిర్బంధ సభ్యత్వాన్ని రద్దుచేసే ఆర్డినెన్స్ ఉపసంహరణను గురించి మంత్రివర్గం మొదటి సమావేశంలో పరిశీలించగలమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ వేడిక్కడ చెప్పారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, మంత్రివర్గం ఎప్పుడు సమావేశం కావాలన్నదీ మాత్రం చెప్పలేదు.

మంత్రివర్గం విస్తరణ త్వరలో జరగగలదని చెప్పారు కాని తేదీ మాత్రం చెప్పలేదు.

తన ముఖ్యమంత్రిని నియమించాలా? అవసరం లేదా అన్న విషయాన్ని గురించి తాను ఆలోచించడం లేదని ఆయన అన్నారు.

మంత్రివర్గం విస్తరణ జరిగిన తరువాత మంత్రివర్గం తొలి సమావేశం జరగుతుందని శ్రీ టి. ఎన్. సింగ్ ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

రాష్ట్రానికి కేంద్ర సహాయం

ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రానికి ప్రణాళికతో సంబంధంలేకుండా అదనపు కేటాయింపులకోసం తాము కృషి చేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమలను గణనీయంగా పెంపొందించడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కృషి చేయవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

యు.పి. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు

శ్రీ కమలాపతి త్రిపాఠికి స్పీకర్ గుర్తింపు

లక్నో, అక్టోబర్ 20— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ నాయకుడుగా కొత్త కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ కమలాపతి త్రిపాఠిని స్పీకర్ శ్రీ ఎ.జి. పేరీ గుర్తించినట్లు అసెంబ్లీ సెక్రటరియేట్ వేడిక్కడ చెప్పారు.

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ గిరిధారీలాల్ ప్రతిపక్ష నాయకునిగా పదవికి రాజీనామా చేయడంతో శ్రీ త్రిపాఠీని ప్రతిపక్ష నాయకునిగా నియమించారు. శ్రీ గిరిధారీలాల్ శ్రీ టి ఎస్. సింగ్ నాయకత్వాన ఏర్పడిన కొత్తమంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 151 మంది సభ్యులతో కొత్త కాంగ్రెసు పెద్ద పార్టీగా వుంది.

కేరళలో భారీ వర్షాలు

త్రివేంద్రంజిల్లాలో ఇద్దరి మృతి

మద్రాసు, అక్టోబర్ 20— ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల కేరళలోని త్రివేంద్రం జిల్లాలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. పొడుగున ఉన్న తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాలో రోజు రోజున వరి పైరు కొట్టుకుపోయింది.

త్రివేంద్రం జిల్లాలోని అన్ని నదులు, కాలువలు నాలుగు రోజులుగా వరుసగా భారీవర్షాలు పడడంవల్ల పొంగి ప్రవహిస్తున్నాయి.

బెంగాల్ గవర్నర్ శ్రీ ధావన్

త్రివేంద్రం, అక్టోబర్ 20—కన్యాకుమారి వెళ్ళడానికి విన్న ఇక్కడకు వచ్చిన పశ్చిమ బెంగాల్ గవర్నరు శ్రీ ఎస్. ఎస్. ధావన్ త్రివేంద్రంలో ఆగిపోయారు.

నాగర్‌కోయిల్ — కన్యాకుమారి పర్యటనకు కొన్ని రోజుల క్రితమువిగిరోయినందున శ్రీ ధవన్ నేడు కన్యాకుమారి వెళ్ళలేక పోయారు.

మైసూరు ప్రభుత్వం త్వరలోనే విద్యా నుంచి దాదాపు పెయ్యిమందుల వేలిపిడం బంగారమును వి తులాలను కొనుగోలు చేసి, వ్యవసాయదారులకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి శ్రీ రాచయ్య ప్రకటించారు.

రాజర్స్ - గ్రోమికో చర్చలు సమాప్తి

గురువారం ఉదయం నిక్సన్‌తో సోవియెట్ రాయబారి సమావేశం

న్యూయార్క్, అక్టోబరు 20— అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్, సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోల మధ్య సమావేశాలు ముగిశాయి.

సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో గురువారం ఉదయం వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ నిక్సన్‌ను కలుసుకొంటారు.

ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఆండ్రీగ్రోమికో కలుసుకొన్నప్పుడు పశ్చిమ ఆసియా, బెర్లిన్ సమస్యలను గురించి ప్రధానంగా చర్చించగలరని అనుకుంటున్నారు.

అయితే పశ్చిమ ఆసియా సమస్యపై రెండు వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు అలాగే వున్నాయి.

సమితిలో అరబ్-ఇజ్రాయెల్ శాంతి సంభాషణలు మరోమారు తిరిగి ప్రారంభించే విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిలేదని అమెరికా అధికార వర్గాలవారు చెప్పారు.

నిక్సన్ విందు బహిష్కరణకు కొన్ని దేశాల యోచన

న్యూయార్క్, అక్టోబర్ 20— వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ నిక్సన్ శనివారం రాత్రి ఏర్పాటు చేయనున్న విందును బహిష్కరించాలని కొన్ని దేశాల ప్రతినిధులు యోచిస్తున్నారు.

